సాక్షి పల్నాడు

సోమవారం | 3 | జూలై | 2023



కనకదుర్గమ్మకు సారె

తాడేపల్లిరూరల్ : నులకపేట వరసిద్ధివినాయక దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై ఉన్న కనకదుర్గమ్మకు భక్తులు సారె సమర్పించారు.



నిత్యాన్నదానానికి విరాళం

విజయవాడ : దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి గన్నవరం బీబీగూడెంకు చెందిన వెంకటరత్నం కుటుంబం నిత్యాన్నదానానికి రూ. 1,01,116 విరాళాన్ని అందజేశారు.



నేడు వేణుగోపాలస్వామి కల్యాణం

గంపలగూడెం: నెమలి వేణుగోపాలస్వామి కల్యాణాన్ని సోమవారం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో ఆర్యవైశ్య సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

న్యూస్‌రీల్

నేడు బాలచాముండేశ్వరికి శాకంబరి అలంకారం

అమరావతి: అమరావతి బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం బాలచాముండేశ్వరిదేవి శాకాంబరిమాత అలంకారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వేమూరి గోపి తెలిపారు. ఆషాఢమాసం పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో అలకరిస్తామని పేర్కొన్నారు.

43 మంది హెచ్‌ఎంలకు ఎంఈవోలుగా పోస్టింగ్స్



గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న 43 మంది గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయులు ఎంఈవో–1 పోస్టుల్లో నియమితులయ్యారు. ఆదివారం గుంటూరులోని పాఠశాల విద్య ఆర్జేడీ కార్యాలయంలో ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు అధ్యక్షతన కౌన్సెలింగ్ జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఖాళీగా ఉన్న 89 ఎంఈఓ–1 పోస్టులను ప్రభుత్వ యాజమాన్యంలోని హెచ్‌ఎంలతో భర్తీ చేసేందుకు జరిగిన ఈ కౌన్సెలింగ్‌కు 61 మంది హాజరయ్యారు. ఎంఈఓలుగా వెళ్లేందుకు అంగీకారం తెలిపిన 43 మంది హెచ్‌ఎంలకు పోస్టింగ్ కేటాయిస్తూ ఆర్జేడీ సుబ్బారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఈఓ–1 పోస్టుల భర్తీ ద్వారా ఖాళీ అయిన గ్రేడ్–2 హెచ్‌ఎం పోస్టులను సీనియార్టీ ప్రాతిపదికన ఉద్యోగోన్నతులతో భర్తీ చేయనున్నట్లు ఆర్జేడీ సుబ్బారావు చెప్పారు. పోస్టింగ్స్ అందుకున్న ఎంఈవోలందరూ సోమవారం ఉదయం తమకు కేటాయించిన మండలాల్లో ఎంపీడీఓలకు సమాచారాన్ని ఇచ్చి విధుల్లో చేరాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో ఆర్జేడీ కార్యాలయ ఉద్యోగులతో పాటు ఉర్దూ డీఐ షేక్ ఎండీ ఖాసిం పాల్గొన్నారు.

అవగాహనతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట

ఎస్పీ వకుల్‌జిందాల్



బాపట్లటౌన్: అవగాహనతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయగలమని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వకుల్‌జిందాల్ మాట్లాడుతూ ఓఎల్ఎక్స్ ద్వారా చాలామంది మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు లింకులు పంపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయొద్దని సూచించారు. ఎవరైనా లింకులు పంపితే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేయాలని చెప్పారు. అనంతరం ఎపిస్పీ ఓఎల్ఎక్స్ మోసాలపై ముద్రించిన అవగాహన పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు.

కృష్ణానదిలో వ్యక్తి గల్లంతు

అచ్చంపేట: సత్తెమ్మతల్లి సందర్శనకు వచ్చిన వ్యక్తి గింజుపల్లి వద్ద కృష్ణానదిలో పడి గల్లంతైన ఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. తాటికొండలోని బ్రహ్మంగారి వీధిలో నివశించే తాడిబోయిన ప్రభాకరరావు మరో 13 మందితో మాదిపాడులో వెలసిన సత్తెమ్మతల్లిని దర్శించుకునేందుకు వచ్చారు. సాయంత్ర ఆరుగంటలకు భోజనాలు చేసేందుకు గింజుపల్లి వద్దగల కృష్ణానది తీరానికి వెళ్లారు. ఈ సమయంలో ప్రభాకరరావు స్నానం చేసేందుకు నదిలో దిగి గల్లంతయ్యాడు. తనతో వచ్చినవారు ఎంత యత్నించినా ఆచూకీ దొరకలేదు. ఇంతలో చీకటి పడటంతో వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టనున్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 519.60 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 900 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 808.50 అడుగుల వద్ద ఉంది.

సాక్షి, ఆర్‌సీ గ్రూప్‌–2

సెమినార్ గ్రాండ్ సక్సెస్

'సాక్షి' కృషిపై ప్రశంసల జల్లు

- భారీగా తరలివచ్చిన ఉద్యోగార్థులు, విద్యార్థులు
- లెజండరీ ఫ్యాకల్టీ బృందం ఆధ్వర్యంలో అవగాహన
- ప్రసంగంతో అభ్యర్థులను ఉత్తేజితులను చేసిన సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత
- ట్యాలెంట్ టెస్టులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐడీ ఎస్పీ సరిత వేదికపై లెజండరీ ఫ్యాకల్టీ సభ్యులు ఎండీ పాషా, బి.కృష్ణారెడ్డి, సి.హరికృష్ణ, ఆర్‌సీ సంస్థ నిర్వాహకులు మెండెం కిరణ్‌కుమార్, అబ్దుల్ కరీం

గుంటూరు ఎడ్యుకేషన్, పాత గుంటూరు: ప్రభుత్వ ఉద్యోగ సాధనే ధ్యేయంగా శ్రమిస్తున్న యువతకు మార్గనిర్దేశం చేయాలన్న లక్ష్యంతో ''సాక్షి మీడియా గ్రూప్'' ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ సంయుక్తంగా గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్–2 ఉచిత అవగాహన సదస్సు దిగ్విజయంగా ముగిసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పోటీ పరీక్షల శిక్షణలో పేరుగాంచిన లెజండరీ ఫ్యాకల్టీ బృందం ఆధ్వర్యంలో గ్రూప్–2 పరీక్షల సన్నద్ధత, సబ్జెక్టు అంశాలపై అవగాహన కల్పించారు. ఉద్యోగార్థులతో పాటు డిగ్రీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో వెయ్యి పోస్టులను భర్తీ చేసేందుకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో పరీక్షల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను ఫ్యాకల్టీ బృందం వివరించింది. యువతకు దిశానిర్దేశం చేసింది. అనంతరం టాలెంట్ టెస్ట్ నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. సదస్సులో సాక్షి బ్యూరో ఇన్‌చార్జ్ డి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప బలం గొప్పది

ముఖ్య అతిథిగా సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం తాను లా పూర్తి చేసిన తరువాత సివిల్స్ శిక్షణ సమయంలో హిస్టరీపై అవగాహన కోసం లెజండరీ ఫ్యాకల్టీ టీంలో ఒకరైన డాక్టర్ అబ్దుల్ కరీంను సంప్రదించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అందించిన శిక్షణ తనకు ఎంతో మేలు చేసిందని చెప్పారు. అలాగే బి.కృష్ణారెడ్డి, సి.హరికృష్ణ, ఎండీ పాషా లెజండరీ ఫ్యాకల్టీగా గుర్తింపు పొందారని చెప్పారు. మెండెం కిరణ్‌కుమార్ తాను స్థాపించిన ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ ద్వారా లెజండరీ ఫ్యాకల్టీని ఒక వేదికపైకి తెచ్చి ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ కల్పిస్తున్నారని అభినందించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసినట్లుగా పోటీ పరీక్షల శిక్షణలో అపార అనుభవం గడించిన లెజండరీ ఫ్యాకల్టీ బృందం నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగ సాధకులుగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చునని, పలు ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. అభ్యర్థుల్లో ఆత్మ విశ్వాసం పెంచే ప్రయత్నం చేశారు. విజయానికి కఠోర శ్రమ తప్ప దగ్గర దారులేవీ లేవని స్పష్టం చేశారు. సాధారణ గృహిణి అయిన తాను ప్రస్తుతం సీఐడీ ఎస్పీగా సంతృప్తితో కూడిన జీవితాన్ని గడుపుతున్నానంటే అది తన గురువులు, ఉద్యోగ పరీక్షలకు శిక్షణ ఇచ్చిన ఫ్యాకల్టీ బృందం గొప్పతనమేనని స్పష్టం చేశారు. వెయ్యి పోస్టుల్లో తనకు ఒక పోస్టు చాలు అనే లక్ష్యంతో అభ్యర్థులు శ్రమించాలని సూచించారు. కాన్సెప్ట్ ఓరియెంటెడ్‌గా చదవాలని చెప్పారు.



హాజరైన పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు

విజేతలకు నగదు బహుమతులు

గ్రూప్ 2 పరీక్షలపై అవగాహన కోసం నిర్వహించిన ట్యాలెంట్ టెస్టులో 75 మార్కులకు గాను 41 మార్కులతో పి.బుచ్చయ్య ప్రథమస్థానం, 38 మార్కులతో వీఎస్ఆర్ కోటేశ్వరరావు ద్వితీయ స్థానంలో నిలిచారు. 37 మార్కులతో ముగ్గురు అభ్యర్థులు ఎ.బంగారయ్య, జి.సంతోష్ ఎస్.వెంకటేష్ తృతీయస్థానం సాధించారు. వీరికి నగదు బహుమతులను నిర్వాహకులు అందించారు. వీరితో పాటు మరో 23 మందికి గ్రూప్–2 ప్రిపరేషన్ పుస్తకాలను బహూకరించారు.

అభ్యర్థుల అభిప్రాయ మాలిక -8లో

జేవీకే పంపిణీలో అలక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

డీఈఓ, ఎంఇఓలు, హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసు

నరసరావుపేట: జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ విషయంలో అలసత్వం ప్రదర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారితోపాటు అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి, ఐదుగురు ఎంఈఓలు, 19 మంది ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదివారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. షోకాజ్ నోటీసులు అందుకున్నవారిలో డీఈఓ కె.శామ్యూల్, అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, మాచర్ల ఎంఈఓ వి.నాగయ్య, క్రోసూరు ఎంఈఓ జి.ఏసురత్నం, రెంటచింతల ఎంఈఓ అల్లి. సురేష్, వెల్దుర్తి ఎంఈఓ బి.గోవిందయ్య, నరసరావుపేట ఎంఈఓ ఎస్.నాగేశ్వరరావు, చిలకలూరిపేట మురికిపూడి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ధనలక్ష్మి, నాదెండ్ల మండలం సాతులూరు హెచ్‌ఎం బి.వెంకట్రావు, నాదెండ్ల మండలం నాదెండ్ల జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కట్టూరు నిర్మల, మాచర్ల టీపీసౌత్ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ హెచ్‌ఎం డి.తౌర్య, నరసరావుపేట ఎస్‌టీఆర్ ఎంపీఎల్ హైస్కూల్ హెచ్‌ఎం తౌరయ్య, వినుకొండ సోషల్ వెల్ఫేర్ స్కూల్ హెచ్‌ఎం గంటా సరస్వతి, వెల్దుర్తి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, దాచేపల్లి గామాలపాడు ఎంపీయూపీ స్కూల్ హెచ్‌ఎం వి.సాంబశివారెడ్డి, నరసరావుపేట మండలం జొన్నలగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం బి.మల్లికార్జునరావు, ఇస్సపాలెం ఎంపీ స్కూల్ హెచ్‌ఎం షేక్ మహమద్‌రసూల్, దాచేపల్లి మండలం కేశనపల్లి ఎంపీయూపీ స్కూల్ హెచ్‌ఎం సీహెచ్ ఏసురత్నం, నరసరావుపేట లాల్ బహదూర్ యూపీ స్కూల్ హెచ్‌ఎం ఎ. నాగ శిరోమణి, నరసరావుపేట మండల మొలకలూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సార బత్తులశివయ్య, రెంటచింతల ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ హెచ్‌ఎం సింహాద్రి మోహన్, నరసరావుపేట మండల కేతుముక్కల అగ్రహారం ఎంజేపీ బీసీ వెల్ఫేర్ స్కూల్ హెచ్‌ఎం సింగంపల్లి సత్యవతి, నరసరావుపేట ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల స్కూల్ హెచ్‌ఎం ముదునూరు కుమారి, దాచేపల్లి కేజీబీవీ స్కూల్ హెచ్‌ఎం శాంతి, వెల్దుర్తి కేజీబీవీ స్కూల్ హెచ్‌ఎం ఏ పుష్పరాణి, కారంపూడి కేజీబీవీ స్కూల్ హెచ్‌ఎం ఎ.శైలజ ఉన్నారు.

గుప్తనిధుల కోసం గుడిలో తవ్వకాలు

ఏడుగురిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

బేస్తవారిపేట: గుప్తనిధుల కోసం పురాతన గుడిలో తవ్వకాలకు పాల్పడిన ఏడుగురిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన బాపట్ల జిల్లా బేస్తవారిపేట మండలంలోని పిటికాయగుళ్లలో శనివారం అర్ధరాత్రి జరిగింది. పురాతన ఆలయమైన పిటికేశ్వరస్వామి గుడిలో గుప్తనిధుల కోసం శనివారం అర్ధరాత్రి కొందరు తవ్వకాలు చేపట్టారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం వేల్చూరుకు చెందిన షేక్ జానీబాషా గతంలో బేస్తవారిపేట పరిసర ప్రాంతాల్లో తాపీమేస్త్రిగా పనులు చేశాడు. ఆ సమయంలో ఈ ఆలయం గురించి తెలుసుకున్నాడు. గుప్తనిధులు ఉంటాయనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌కు చెందిన రామోజీకుమారస్వామి, బిక్కి నాయుడు, మంతు హరిశంకర్, అద్దంకికి చెందిన బనావత్ సతీష్‌నాయక్, కొత్తపట్నంకు చెందిన గాలి నాగిరెడ్డి, మార్కాపురంకు చెందిన ఏడుకొండలును మాట్లాడుకున్నాడు. ఏడుగురూ కలిసి ఓ వాహనంలో రాత్రి 11 గంటల నుంచి రెక్కీ నిర్వహించారు. ఇద్దరు బస్టాండ్ పరిసరాల్లో వాహనాన్ని నిలిపారు. ఐదుగురు మెటల్ డిటెక్టర్‌తో టార్చిలైట్లు వేసుకుని తవ్వకాలు చేపట్టారు. డాబాలపై పడుకున్న కొందరు గుడి పరిసరాల్లో టార్చిలైట్లు వెలుగుతుండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీనిని గ్రహించిన ఏడుగురూ వాహనంలో పరారయ్యేందుకు యత్నించగా గ్రామస్తులు పట్టుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నారు. వారి వాహనంతోపాటు తవ్వకాలు చేపట్టేందుకు తీసుకొచ్చిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మాధవరావు తెలిపారు.



పట్టుబడిన నిందితులు

బోనం.. ధూం ధాం

దుర్గమ్మకు తెలంగాణ బంగారు బోనం సమర్పణ

- ఉత్సవంలా సాగిన ఊరేగింపు
- శాకంబరీదేవి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

విజయవాడ: రెండు తెలుగు రాష్ట్రాలలో పాడి పంటలతో రైతులు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుతూ హైదరాబాద్ పాతబస్తీకి చెందిన మహంకాళి జాతర ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ఆదివారం దుర్గమ్మకు బంగారు బోనాన్ని సమర్పించింది. ఆషాఢ మాసోత్సవాలలో ఏటా మహంకాళీ జాతర కమిటీ దుర్గమ్మకు బంగారు బోనం సమర్పించడం ఆనవాయితీ. బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా దుర్గగుడికి బయలుదేరారు. బోనాలకు దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, దుర్గగుడి ఈవో భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు పూజా కార్యక్రమాల అనంతరం బంగారు బోనంతో జాతర కమిటీ ఇంద్రకీలాద్రికి బయలుదేరింది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, తీన్‌మార్ డప్పులు పోతురాజుల విన్యాసాలు, బేతాళ నృత్యాల మధ్య ఊరేగింపు కనకదుర్గనగర్, దుర్గాఘాట్, ఘాట్‌రోడ్డు మీదగా ఆలయానికి చేరుకుంది. ఈ ఏడాది ఊరేగింపులో అమ్మవారి విగ్రహంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనం ఆకట్టుకుంది. బంగారు బోనం ధరించి ఆలయానికి చేరుకున్న జోగిని శ్యామలను ఈవో భ్రమరాంబ, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. బోనాలను తీసుకుని ఇంద్రకీలాద్రికి చేరుకున్న సుమారు 6 వందల మందికి దేవస్థానం ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనం కల్పించింది.



బోనం సమర్పించేందుకు తీసుకెళ్తున్న భక్తులు

మతిలేని పవన్

- పిచ్చికుక్కలా మాట్లాడుతున్నారు
- వివాహాలు చేసుకోవడంలో విప్లవకారుడే
- చంద్రబాబు కోసమే పార్టీ నడుపుతున్నారు
- లోకేష్ పల్లకీ మోస్తున్నారు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి ధ్వజం

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): ''పవన్‌కల్యాణ్ ఒక మ్యాడ్ డాగ్.. అంటే పిచ్చికుక్క.. భీమవరంలో అతను మాట్లాడిన మాటలు ఒక వీధి రౌడీని.. ఒక అసాంఘిక శక్తిని తలపించేలా ఉన్నాయి. తన వాహనానికి అద్భుతమైన అమ్మవారి పేరు వారాహి అని పెట్టుకుని అందులోకి ఎక్కి బూతులు తిడుతూ.. పిచ్చి కుక్కలా స్వైర విహారం చేస్తున్నారు'' అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. రాజకీయాల్లో చీడపురుగు లాంటి వ్యక్తి పవన్‌కల్యాణ్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అంబటి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరంలో పవన్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే మతిభ్రమించి మాట్లాడుతున్నారనిపిస్తోందని, కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదొద్దని ప్రజలకు, ముఖ్యంగా యువతకు చెబుతున్నామని పేర్కొన్నారు. కేవలం చంద్రబాబునాయుడు కోసమే పార్టీని పెట్టి.. లోకేష్ పల్లకీని మోస్తూ.. బాబు కోసమే ప్రచారం చేస్తున్న దౌర్భాగ్య పరిస్థితుల్లో పవన్ ఉన్నారని విమర్శించారు. ఊగిపోతూ మాట్లాడుతున్నారంటే కోపం వచ్చే పవన్ కళ్యాణ్.. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను పచ్చి బూతులు తిట్టొచ్చా, వైఎస్సార్ సీపీలోని కాపు కొడుకులంటూ నోరుపారేసుకుంటూ చెప్పులు చూపించవచ్చా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతున్నారని పవన్ ఓ భుజాలు తడుముకుంటున్నారని, పవన్ ఏ పాలసీల గురించి మాట్లాడుతున్నారో చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పేదలకు.. పెత్తందార్లకు మధ్య జరిగే ఎన్నికల సంగ్రామంలో పవన్ పెత్తందార్లకు మద్దతుగా నిలబడ్డారని, మరోమారు ఖచ్చితంగా ఓటమి తప్పదని అంబటి స్పష్టం చేశారు. వారాహి అనేది ఒక అద్భుతమైన దేవత అని.. ఆ వాహనం ఎక్కగానే చిందులు వేస్తున్నారని, ఆయన బూతుల పర్వంతో వారాహి వరాహలా మారిపోయిందని, పంది మీది ఎక్కిన మ్యాడ్ డాగ్ పవన్‌కళ్యాణ్ అని మంత్రి రాంబాబు దుయ్యబట్టారు. ఉభయ గోదావరి జిల్లాల్లో మాత్రం వైఎస్సార్ సీపీని అసలు గెలవనివ్వనని చెబుతున్న పవన్, ఆ రెండు జిల్లాలు మాత్రమే చంద్రబాబుకు అమ్మారా అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్ పదవి నుంచి దిగిపోవాలంటున్న పవన్ కళ్యాణ్ ఎందుకు దిగిపోవాలో కూడా చెప్పాలన్నారు. సీఎం జగన్‌ను ఫ్యాక్షనిస్టు అంటున్న పవన్ కళ్యాణ్.. తాను విప్లవ, పోరాటాల నుంచి వచ్చానని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పవన్ కేవలం వివాహ వ్యవస్థలో మాత్రమే విప్లవకారుడని అంబటి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సీఎం జగన్ గురించి అంతా తెలుసు అంటున్న ఆయన ఒక పుస్తకం రాయాలని సూచించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రూ 2.23 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి రావడం, వైఎస్సార్ సీపీ వాళ్లను తిట్టడం, తిరిగి తిట్టించుకుని వెళ్లిపోవడం.. పవన్‌కు పరిపాటిగా మారిందని అంబటి పేర్కొన్నారు. తాను తెగించి వచ్చానని చెబుతున్న పవన్ పాకిస్తాన్‌తో యుద్ధానికి ఏమైనా వెళ్తున్నారా? కుస్తీ పోటీలకు సిద్ధమవుతున్నారా అని మంత్రి ప్రశ్నించారు. ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్న పవన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతలు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన పార్టీ నేతలు

'ఉన్నతి'తో ఇంతింతై

- వడ్డీలేని రుణంతో ఆర్థిక ప్రగతి
- 107 రకాల జీవనోపాధులతో సుస్థిరత
- ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాల్లో మెరుగైన మార్పు
- రుణం రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంపు
- ఈ ఏడాది రుణ లక్ష్యం రూ.5.14 కోట్లు

యడ్లపాడు: మహిళల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల ద్వారా వారికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అక్కచెల్లెళ్ల జీవన ప్రమాణాల మెరుగుకు మరిన్ని చర్యలు చేపడుతోంది. జీవనోపాధి కోసం ఉన్నతి పథకం ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తోంది. ఫలితంగా వనితామణులు ఆర్థికస్వావలంబన దిశగా సాగుతున్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా ఉన్నతి పథకం దిగ్విజయంగా అమలవుతోంది.

ఈ ఏడాది నుంచి రుణం పెంపు

ఉన్నతి పథకం ద్వారా గతంలో ఒక్కో మహిళకు రూ.50 వేల వరకు రుణం ఇచ్చేవారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వం దానిని రూ.లక్షకు పెంచింది. అలాగే ఉన్నతి సురక్ష బీమా సదుపాయాన్ని కల్పిస్తోంది. రుణం పొందిన మహిళ రూ.వెయ్యికి కేవలం రూ.4 ప్రీమియం చెల్లిస్తే ప్రమాద లేదా సహజ మరణం సంభవించినప్పుడు అప్పటి వరకు ఉన్న రుణ నిల్వను వారి కుటుంబ సభ్యులు చెల్లించే పని లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఇప్పటివరకు 8,015 మందికి రుణాలు

పల్నాడు జిల్లాలోని 28 మండలాల్లో 1,044 గ్రామ సంఘాలు, 3,641 డ్వాక్రా సంఘాలు, 3,72,126 మంది సభ్యులు ఉన్నారు. వీటిలో 7,842 ఎస్సీ సంఘాలు ఉండగా, 95,165 సభ్యులు, 2,346 ఎస్టీ మహిళా సంఘాలు ఉండగా 3,1427మంది సభ్యులు ఉన్నారు. ఇప్పటివరకు 8,015 మంది సభ్యులకు రూ.33,59,41,827 ఉన్నతి రుణాలు ఇచ్చారు. గత ఆర్థిక సంవత్సరంలో 730 మంది ఎస్సీ మహిళలకు రూ.3,59,30,000, 321 మంది ఎస్టీ మహిళలకు రూ.1,52,35,000 రుణాలు లభించాయి. మొత్తం 1,051 మందికి రూ.5,11,65,000 మేర ప్రయోజనం చేకూరింది.

రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు

ఉన్నతి పథకం ద్వారా వచ్చే వడ్డీలేని రుణాలతో లబ్ధిదారులు వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవచ్చు. వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు నిర్వహించుకోవచ్చు. ఒక్కో సభ్యురాలు రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు వారి జీవనోపాధి ఆధారంగా రుణం పొందొచ్చు. ప్రతినెలా రుణగ్రహీతలు డీఈవో సెర్ప్ ఉన్నతి ఖాతాలకు గ్రామ సంఘాల ద్వారా వాయిదాలు చెల్లించాలి. స్త్రీనిధి రుణాలు తీసుకున్న సభ్యులు ఉన్నతి పథకానికి అనర్హులు.

ప్రస్తుత ఏడాది (2023-24) రుణ లక్ష్యం ఇలా(రూ.లక్షల్లో)..

సామాజిక వర్గం	లబ్ధిదారులు	రుణ మొత్తం
ఎస్సీ	590	375
ఎస్టీ	150	75
చెంచులు	117	55
యానాదులు	18	9
మొత్తం	875	514

కష్టాలను తరిమి'కొట్టు'



ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈమె పేరు ఆనందమ్మ. ఊరు తిమ్మాపురం. ఉన్నతి పథకం ద్వారా రూ.50 వేలు రుణం పొంది చిల్లర కొట్టు పెట్టుకుంది. కష్టాలను తరిమికొట్టి.. హాయిగా ఆనందంగా జీవిస్తోంది.

కా'పాడి'న ఉన్నతి



ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈమె పేరు ఏసమ్మ. ఈమె కుటుంబానికి ఉన్నతి పథకం ఆసరాగా నిలిచింది. రూ.50 వేల రుణం లభించడంతో ఏసమ్మ పాడిపశువు పెంపకం ద్వారా కుటుంబానికి చేదోడువాదోడుగా నిలుస్తోంది.

ప్రగతి 'అనిత'రసాధ్యం



ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈమె పేరు అనిత. ఊరు తిమ్మాపురం. ఉన్నతి పథకం ద్వారా రూ.50 వేలు రుణం తీసుకుని దుస్తుల దుకాణం పెట్టుకుంది. ఆర్థికస్వావలంబన సాధించి హాయిగా జీవిస్తోంది.

అతివల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



ఎస్సీ, ఎస్టీ మహిళలు వ్యాపార అవసరాలకు రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలు తీసుకోవచ్చు. స్త్రీనిధి రుణాలు తీసుకున్న వారు అనర్హులు. అతివల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ఉన్నతి పథకాన్ని అమలు చేస్తోంది.

– బి.బాలునాయక్, ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్‌డీఏ, వైఎస్సార్ క్రాంతిపథం

సద్వినియోగం చేసుకోవాలి



ఉన్నతి రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. వ్యాపారాలు చేసుకుని వృద్ధి చెందాలి. ఈ ఏడాది రూ.5.14 కోట్ల మేర రుణాలివ్వనున్నాం. 875 మంది మహిళలకు మేలు చేయనున్నాం.

– శివశంకర్ లోతేటి, కలెక్టర్

సాధనతోనే కొలువు సాధ్యం

సాక్షి, ఆర్‌సీ ఎగ్జామ్స్ గ్రూప్‌–2 సెమినార్ గ్రాండ్ సక్సెస్..

గుంటూరు ఎడ్యుకేషన్, పాత గుంటూరు: 'సాక్షి' మీడియా గ్రూప్, ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ సంయుక్తంగా గ్రూప్‌–2 పరీక్షలపై గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలస్థాయిలో లెజెండరీ ఫ్యాకల్టీగా పేరు, ప్రఖ్యాతలు సాధించిన సబ్జెక్టు నిపుణులచే అభ్యర్థులకు అవగాహన కల్పించడంతో పాటు టాలెంట్ టెస్ట్ నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ అవగాహన సదస్సుపై అభ్యర్థుల స్పందన.. ఫ్యాకల్టీల సూచనలు వారి మాటల్లోనే..



పి. బుచ్చయ్యకు మొదటి బహుమతి అందజేస్తున్న ఆర్సీ ఎగ్జామ్స్ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్, ఫ్యాకల్టీలు డాక్టర్ ఎం.అబ్దుల్ కరీం, ఎండీ పాషా, బి.కృష్ణారెడ్డి, సి.హరికృష్ణ



బంగారయ్య, సంతోష్, వెంకటేష్‌లకు మూడవ బహుమతి అందజేస్తున్న మెండెం కిరణ్ కుమార్, డాక్టర్ ఎం. అబ్దుల్ కరీం, ఎండీ పాషా, బి.కృష్ణారెడ్డి, సి.హరికృష్ణ

ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉంటే చాలు



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంగా ఉన్న నిరుద్యోగ యువతకు బెస్ట్ ఫ్యాకల్టీతో అత్యుత్తమ శిక్షణ కల్పించి వారి కలను నిజం చేస్తాం. ఏపీపీఎస్సీ గ్రూప్‌–1, గ్రూప్‌–2 నోటిఫికేషన్లు విడుదల చేయనున్నా దృష్ట్యా, సాక్షి మీడియాతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సుల ద్వారా ప్రయోజనం కలిగిస్తున్నాం. గ్రూప్‌–2 సిలబస్ మారిన దృష్ట్యా, అభ్యర్థులు మరింతగా కష్టపడాలి. ఆరు నెలలు మనవి కావనుకుని శిక్షణ పొందితే విజయం సాధించొచ్చు. అత్యుత్తమ ఫ్యాకల్టీతో అందించే శిక్షణ కోసం అభ్యర్థులు ఆర్సీ మొబైల్ యాప్‌తో పాటు ఈనెల 13న హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ప్రారంభించిన మొదటి బ్యాచ్‌లో చేరగోరు అభ్యర్థులు 8985094499 నంబర్‌లో సంప్రదించాలి.

– ఎం.కిరణ్‌కుమార్, చైర్మన్, ఆర్సీ ఎగ్జామ్స్

ఏకకాలంలో లక్ష ఉద్యోగాలను భర్తీచేసిన సీఎం జగన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఏకకాలంలో లక్ష ఉద్యోగాలను భర్తీ చేసి రికార్డు సృష్టించారు. ఆయా ఉద్యోగాలను సాధించిన వారిలో గ్రూప్‌–1, గ్రూప్‌–2 ఉద్యోగార్థులే అధికంగా ఉన్నారు. సివిల్స్, గ్రూప్‌–1, గ్రూప్‌–2 వంటి పరీక్షకు ప్రిపరేషన్ స్థాయి ఎక్కువగా ఉండాలనేందుకు ఇది ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ఆర్సీ ఎగ్జామ్స్ సంస్థ స్థాపించిన రెండేళ్ల వ్యవధిలోనే ఆన్‌లైన్ తరగతులకు 24వేల మంది అడ్మిషన్ పొందడం సామాన్య విషయం కాదు. నిపుణులైన ఫ్యాకల్టీచే రూపొందించిన నాణ్యతతో కూడిన వీడియోల ద్వారా విద్యార్థులకు తరగతిగదిలో బోధనకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉన్నాయి. ఈనెల 13న హైదరాబాద్ అశోక్‌నగర్‌లో 150 మంది అభ్యర్థులతో మొదటి బ్యాచ్ శిక్షణ ప్రారంభిస్తున్నాం.

– డాక్టర్ అబ్దుల్ కరీం, హిస్టరీ ఫ్యాకల్టీ

ఇదే లాస్ట్ ఛాన్స్‌గా భావించండి



ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యం ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత ఇదే చివరి అవకాశం అనుకుని సన్నద్ధం కావాలి. గ్రూప్‌–2 నోటిఫికేషన్ వచ్చేలోపు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించిన వారే విజేతగా నిలవగలరు. రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలన, ఆర్థిక పరమైన అంశాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రశ్నలు వచ్చే అవకాశాలున్నాయి. ఎకానమీలో 75 మార్కులకు ఇచ్చే ప్రశ్న ల్లో జిల్లాల పునర్విభజన, ఆర్‌బీఐ నిర్ణయాలు, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ అంశాలను అధ్యయనం చేయాలి. ఏపీ ఎకానమీతో పాటు పాలసీ ఓరియెంటెడ్‌గా చదవాలి.

– ఎండీ పాషా, ఎకానమీ

సైన్స్ అండ్ టెక్నాలజీపై పట్టు అవసరం



సైన్స్ అండ్ టెక్నాలజీలో విజయాన్ని సాధించేందుకు అంతరిక్షంపై కనీస అవగాహన ఉండాలి. సమాచార వ్యవస్థను అభివృద్ధి పర్చడంలో ఉపగ్రహాల ఉపయోగం, అంతరిక్ష, రక్షణ రంగాల్లో ఇస్రో పాత్ర. రాకెట్ లాంచర్స్, మిస్సైల్స్ వంటి అంశాలపై పట్టు ఉండాలి. ఇంటర్నెట్ వినియోగం మొదలు చంద్రయాన్, మంగళయాన్ వంటి యాత్రల వరకు అంతరిక్ష స్వరూపంపై సమగ్ర అవగాహన అవసరం. నాసా, ఇస్రో ప్రయోగాలను గురించి కనీస పరిజ్ఞానం కీలకం

– సి.హరికృష్ణ, సైన్స్ అండ్ టెక్నాలజీ

రాజ్యాంగంపై కనీస పరిజ్ఞానం అవసరం



పాలిటీలో విజయం సాధించేందుకు ఏ ఒక్క పుస్తకమో చదివితే చాలదు. భారత సమాజం నుంచి ఎన్నో అంశాల సమాహారంగా ప్రశ్నలు ఉంటాయి. రాజ్యాంగంపై కనీస పరిజ్ఞానం, మౌలిక సూత్రాలపై అవగాహన ముఖ్యం. సిలబస్‌పై సంపూర్ణ అవగాహన పెంచుకుని విజయాన్ని చేరుకోవాలి. ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై అవగాహన ఉండాలి.

– బి.కృష్ణారెడ్డి, పాలిటీ

గ్రూప్‌–2 పై మంచి అవగాహన..



సాక్షి, ఆర్‌సీ ఎగ్జామ్స్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 పరీక్షలపై అభ్యర్థులకు మంచి అవగాహన కల్పించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు మంచి విషయాలను వివరించారు. తొలిసారిగా పరీక్షలకు సన్నద్ధమయ్యేవారితో పాటు తక్కువ సమయంలో విజయ సాధనతో పాటు ప్రణాళిక రూపకల్పనపై స్పష్టత ఇచ్చారు.

– ఎం.మాధవి, కానిస్టేబుల్, దిశా పోలీస్ స్టేషన్, నరసరావుపేట

ఆత్మస్థైర్యం నింపారు



సీఎం వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాను. గ్రూప్‌–2 వంటి పోటీ పరీక్షలపై అవగాహన సదస్సుకు తొలిసారి హాజరయ్యాను. సదస్సు ద్వారా నిరుద్యోగుల్లో స్ఫూర్తిని నింపారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే ముందుగా ఆత్మస్థైర్యం అనేది కీలకం. పరీక్షల సన్నద్ధత, సిలబస్ తదితర అంశాలపై వివరించిన తీరు ఆకట్టుకుంది.

– ఎం.గంగాధర్, సచివాలయ ఉద్యోగి, గుంటూరు

ఉన్నత కొలువుల సాధనకు దిక్సూచి



ఉన్నత కొలువులు సాధించాలని సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు దిక్సూచిగా ఉపయోగపడతాయి. ఇందుకు కృషి చేసిన సాక్షి యాజమాన్యానికి ధన్యవాదాలు. ఉన్నత కొలువు సాధించాలన్న నా లక్ష్యానికి ఈ సదస్సు ఒక చక్కటి మార్గ నిర్దేశం చేసింది. నాకు గతంలో పోటీ పరీక్షలంటే భయం ఉండేది. ఈ సదస్సుకు హాజరవడంతో ఆ భయం పోయి ధైర్యం వచ్చింది.

– పి.మహిమ, విద్యార్థిని, గుంటూరు

ఆత్మవిశ్వాసం పెరిగింది



పొన్నెకల్లులో గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాను. ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేయాలన్న ఆశతో 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్నాను. గ్రూప్‌–1, గ్రూప్‌–2కు సన్నద్ధం అవుతున్న సమయంలో ఇలాంటి అవగాహన కార్యక్రమం ఎంతో అవసరం. ఎంతో పేరొందిన ఫ్యాకల్టీలు చెప్పే అనుభవాలు, మెలకువలు నాలో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి.

– సుధాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్, వార్డు సచివాలయం, పొన్నెకల్లు

లక్ష్యం నిర్దేశించుకున్నా..



సాక్షి మీడియా నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరవడం ద్వారా ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకోగలిగాను. పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలని అంశంపై అవగాహన కలిగింది. పోటీ పరీక్షలంటే ఇప్పటివరకు ఒక విధమైన భయం ఉండేది. చాలామంది పోటీ పడతారు. మనం సాధించగలమా అనే అప నమ్మకం ఉండేది. ఈ సదస్సుతో ఆ భయం దూరమైంది. బేసిక్స్ అంశాలపై పట్టు ఎలా సాధించాలో వివరించిన తీరు చాలా బాగుంది.

– కోట లావణ్య, విద్యార్థిని, గుంటూరు

తిరుమల కళాశాలకు అటానమస్ హోదా



గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని విజయశ్రీని అభినందిస్తున్న కళాశాల చైర్మన్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, కార్యదర్శి రావెల సత్యనారాయణ తదితరులు

నరసరావుపేటరూరల్: తిరుమల ఇంజినీరింగ్ కళాశాల అటానమస్ హోదాను పొందినట్టు కళాశాల చైర్మన్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. కళాశాలలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, కార్యదర్శి రావెల సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నలబోతు వెంకట్రావులు పాల్గొన్నారు. పల్నాడు ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 2008లో కళాశాలను ప్రారంభించినట్టు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. బహుళ జాతి కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా విద్యార్థులకు ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం నుంచే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. ఈ ఏడాది 350 మంది విద్యార్థులు 603 ఉద్యోగాలు సాధించారని తెలిపారు. కళాశాలలో కల్పిస్తున్న వసతులు, ల్యాబ్స్, అధ్యాపకుల బృందాన్ని పరిశీలించిన నాక్ బృందం కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్‌ను కల్పించినట్టు తెలిపారు. ఈఈఈ, ఈసీఈ బ్రాంచ్‌లకు ఎన్‌బీఏ గుర్తింపు లభించిందన్నారు. కళాశాలకు అటానమస్ హోదా పది సంవత్సరాలు కొనసాగుతుందన్నారు. ఈసీఈ బ్రాంచ్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని విజయశ్రీ, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులను కళాశాల పాలకవర్గం అభినందించింది. కళాశాలను యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.సాంబశివరావు పాల్గొన్నారు.

ఆర్ట్ గ్యాలరీని సందర్శించిన జాయింట్ కలెక్టర్



జేసీ శ్యాంప్రసాద్‌ను సత్కరిస్తున్న జింకా రామారావు, కుటుంబ సభ్యులు, కళాకారులు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని జర్నలిస్టుల కాంప్లెక్స్‌లో గల ప్రముఖ చిత్రకారుడు జింకా రామారావు ఆర్ట్ గ్యాలరీని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆదివారం సందర్శించారు. జింకా రామారావు తన స్వహస్తాలతో గీసిన అక్రిలిక్ పెయింటింగ్ చిత్రాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. చిత్రాలు గీయడమేగాక భవిష్యత్తు తరాలను ప్రోత్సహించేలా ఆ చిత్రలను భద్రపరచి గ్యాలరీని కొనసాగిస్తున్న చిత్రకారుడు రామారావును ఆయన ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. తొలిసారి ఆర్ట్ గ్యాలరీని సందర్శించిన జాయింట్ కలెక్టర్ శాంప్రసాద్‌ను చిత్రకారుడు రామారావు, ఆయన కుటుంబ సభ్యులు, పలువురు కళాకారులు సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ జేఎల్ఎన్ శర్మ, పీ.ఈశ్వరరెడ్డి, పీవీఎస్ఆర్ ప్రసాద్, అబ్బూరి సత్యనారాయణ, గంగారపు వెంకట్రావు తదితరులు ఉన్నారు.

ఏపీ ఈసెట్‌లో 5వ ర్యాంక్ సాధించిన బండారు స్మైలీ



5వ ర్యాంక్ సాధించిన బండారు స్మైలీ

అమరావతి: అమరావతి మండలం దిడుగు గ్రామానికి చెందిన బండారు స్మైలీ ఏపీ ఈసెట్ ఫలితాలలె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ సాధించింది. విశాఖపట్టణం జిల్లా అనకాపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్న బండారు స్మైలీ ఇటీవల నిర్వహించిన ఇంజినీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలో 114మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ సాధించింది. దిడుగు గ్రామంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న స్మైలీ తండ్రి సాల్మన్‌రాజు కుటుంబసభ్యులు తమ కుమార్తె మొదటి నుంచి బాగా చదువుతుందని ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో 5ర్యాంక్ సాధించటం ఆనందంగా ఉందన్నారు.

వినూత్నకు సత్కారం



రేపల్లె రూరల్: అమరావతికి చెందిన బొల్లిపల్లి వినూత్న ఆల్ ఇండియా సివిల్స్ ఫలితాలలో 462వ ర్యాంకును ఏపీ ఎస్సీ విభాగంలో ప్రథమ స్థానం సాధించింది. ఈ నేపథ్యంలో ఆమె అమ్మమ్మ సొంత గ్రామమైన రేపల్లె మండలం కారుమూరు గ్రామానికి విచ్చేసింది. అంబేడ్కర్ యువజన సంఘాలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం వినూత్నను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జైభీమ్ భారత్ పార్టీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు దోవా రమేష్ రాంజీ, నాయకులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్, కర్రా బాబూరావు, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఈసెట్‌లో సింగుపాలెం విద్యార్థిని ప్రతిభ

రాష్ట్రస్థాయిలో 9వర్యాంక్

రేపల్లెరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఏపీ ఈసెట్ ఫలితాలలో బాపట్ల జిల్లా రేపల్లె మండలం సింగుపాలెం గ్రామానికి చెందిన ఆళ్ల శిరీష ప్రతిభ చాటింది. రాష్ట్రస్థాయిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో 9వ ర్యాంక్ సాధించింది.

సత్తా చాటిన శ్రీకాంత్



శ్రీకాంత్‌ను అభినందిస్తున్న డాక్టర్ పి.సి.సాయి

బాపట్ల: బాపట్ల యువకుడు కొల్లూరు వెంకట శ్రీకాంత్ ఇండియన్ ఫారెస్టు సర్వీసుకు ఎంపిక కావటం ఎంతో సంతోషంగా ఉందని ఫోరంఫర్‌బెటర్‌బాపట్ల కార్యదర్శి డాక్టరు పి.సి.సాయిబాబు పేర్కొన్నారు. ఐఎఫ్ఎస్ సాధించిన వెంకట శ్రీకాంత్‌ను ఆయన నివాసంలో ఆదివారం సన్మానించారు. క్రమశిక్షణతో చదువుకుని ఐఎఫ్ఎస్‌లో దేశంలోనే మొదటి స్థానంలో నిలవటం ఎంతో గొప్పవిషయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు శ్రీకాంత్ తన తోడ్పాటు నందించాలని సూచించారు. శ్రీకాంత్‌ను కలిసిన వారిలో వెలగా శివరామయ్య, కె.వెంకట రమణ ఉన్నారు.

తిప్పలకట్ట విద్యార్థికి 5వ ర్యాంక్

కొల్లూరు: ఏపీ ఈసెట్ పరీక్షా ఫలితాలలో బాపట్ల జిల్లా కొల్లూరు మండలం తిప్పలకట్టకు చెందిన పెదపల్లి సాత్విక్ ఆదివారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 5వ రాంక్ దక్కించుకున్నాడు.

రోడ్డు ప్రమాదంలో బాలిక దుర్మరణం

తల్లిని సాగనంపేందుకు వచ్చి అనంత లోకాలకు...



చికిత్స పొందుతున్న రూకియా

తెనాలిరూరల్: పండుగకు వచ్చిన తల్లిదండ్రులను సాగనంపేందుకు వెళ్లిన బాలిక రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. అప్పటిదాకా ఆడుతూ పాడుతూ ఉన్న బాలిక మరణంతో ఆ ఇంట విషాదం నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్‌లో నివసిస్తున్న జాఫర్‌పాషా, షెహనాజ్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె రూకియా(8) తెనాలి మండలం జగ్గడిగుంటపాలెంలోని అమ్మమ్మ, తాతయ్యల వద్ద ఉంటూ రెండో తరగతి చదువుతోంది. బక్రీద్ పండుగ సందర్భంగా జాఫర్, షెహనాజ్‌లు జగ్గడిగుంటపాలెం వచ్చారు. శనివారం రాత్రి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యేందుకు సిద్ధపడ్డారు. తెనాలి – చందోలు రహదారిపై బస్సు ఎక్కేందుకు వెళ్లారు. తల్లిని సాగనంపేందుకు రూకియా తన అమ్మమ్మతో కలసి వెళ్లింది. రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వచ్చిన మోటారుసైకిల్ బాలికను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలైంది. 108లో తెనాలి ప్రకాశం రోడ్డులోని వైద్యశాలకు తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ పంపారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున రూకియా మృతిచెందింది. అప్పటిదాకా ఆడుతూ పాడుతూ ఉన్న కుమార్తె మరణంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదానికి కారణమైన బైక్‌ను నడిపిన వ్యక్తిని పెదరావూరుకు చెందిన దారా సుబ్రహ్మణ్యంగా పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో అతనికీ గాయాలవ్వగా తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం జరిగిన సమయంలో అతడు మద్యం సేవించి ఉన్నట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయం చేయాలని రాస్తారోకో..

ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలిక కుటుంబానికి న్యాయం చేయాలంటూ కుటుంబసభ్యులు, బంధువులు తెనాలి మండలం జగ్గడిగుంటపాలెంలో రాస్తారోకో చేపట్టారు. సుమారు గంటన్నరపాటు రోడ్డును దిగ్బంధనం చేశారు. టైర్లు కాల్చి తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. పోలీసులు వచ్చి ఆందోళన చేస్తున్న వారికి సర్ది చెప్పారు.

ఆదినారాయణకు పుట్టంరాజు పురస్కారం



ఆదినారాయణకు పురస్కారం అందిస్తున్న పుట్టరాజు, సాహితీవేత్తలు

అద్దంకి: నాగభైరవ ఆదినారాయణకు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ 2023 పురస్కారాన్ని ట్రస్ట్ అధ్యక్షుడు ఆదివారం అందజేశారు. కార్యక్రమం బాపట్ల రచయితల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామసుశీల నిలయంలో నిర్వహించారు. పురస్కారం కింద ఆదినారాయణకు రూ.10 వేలు నగదు, పట్టుబట్టలు, జ్ఞాపికను పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అందజేశారు. బాపట్ల రచయితల సంఘం, సృజన, సాహితీ మిత్రమండలి, పురస్కార గ్రహీతను అభినందించారు. కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వడలి రాధాకృష్ణమూర్తి, డీవీఎం సత్యనారాయణ, బారసం అధ్యక్షుడు తిమ్మన శ్యామ్ మాట్లాడుతూ దూరవిద్య పాఠ్యాంశాల రచయితగా ప్రసిద్ధి గాంచిన ఆదినారాయణకు పురస్కారం అందించడం సముచితమన్నారు. ఈయన నాగభైరవ కోటేశ్వరరావుకు తమ్ముడనిపించుకున్నారన్నారు. మట్టిబండి దీర్ఘ కావ్యాన్ని గూర్చి ఆర్‌వీ రాఘవరావు ప్రసంగించారు. కార్యక్రమంలో దేవపాలన, లక్కరాజు చంద్రశేఖర్, పీసీహెచ్ కోటయ్య, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, పాలపర్తి జ్యోతిష్మతి, ఈ శేషతల్పసాయి, జే ప్రతాప్, ఎస్ వెంకటేశ్వర్లు, ఎల్ వెంకటారవు, శ్రీధర్, సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు, కవులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

అమరావతి: స్థానిక గోపాల్‌నగర్‌కు చెందిన నల్లిబోయిన ఏడుకొండలు కుమారుడు మణికంఠ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ పూర్తిచేసి ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలో హైదరాబాదుకు చెందిన ఎలిగపల్లి గిరియాదవ్ తాను ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడునని తనకు రైల్వేశాఖలో ఉన్నతమైన వారితో పరిచయాలు ఉన్నాయని రైల్వే మంత్రి కోటాలో ఉద్యోగాలు ఉన్నాయని నమ్మబలికాడు. రైల్వేలో గ్రూప్‌–డి ఉద్యోగానికి రూ.3.5లక్షలు కడితే నెలరోజులలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి డబ్బు ఆర్టీజీఎస్ ద్వారా కట్టించుకున్నాడు. తర్వాత ఫోన్ ఎత్తటం లేదు, సమాధానం చెప్పింది లేదు. దీంతో మణికంఠ తండ్రి నల్లిబోయిన ఏడుకొండలు అమరావతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆదివారం గిరియాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లికార్జునపురం కాలనీ & UDA అప్రూవ్ ప్లాట్స్ & జనరేషన్ సెంటర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. నం: 9848986831. మస్తాం లిక్కర్ గార్డ్.

■ ఒంగోలుగుళ్లపల్లిగ్రోత్‌సెంటర్‌లోNH5కి100మీ దగ్గరలో 20వేల మంది ఎంప్లాయిస్‌తో అభివృద్ధి గల అన్నివసతులతో ఇప్పుడు ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ కలవు. 96188 63613, 78619 42666.

TOLET COMMERCIAL

■ గుంటూరు అరండల్‌పేట 9/2 విశ్వతేజ అపార్ట్‌మెంట్ నందు 1 ఫ్లోర్‌లో G-4 2B/R ఫ్లాట్ ఉత్తర ఫేసింగ్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 98484 77660

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81818 97978

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

WANTED

■ Wanted Analysts, Qual: Any Graduation and preferably 30 WPM Typing Speed. Attractive Salary Package. Interested Candidates can walk in interview from 10.30AM on all weekdays at Apex Solutions Ltd. Contact on 9392757696, 9392757686

■ టీచర్లు కావలెను. VI to IX EM క్లాసులకు ఇంగ్లీషు, మాత్స్, ఫిజికల్‌సైన్స్ బోధించుటకు అర్హత, అనుభవం కలిగిన పార్ట్‌టైం టీచర్లు కావలెను. జీతం: 12,000–18000 వరకు. విశ్వ జ్యోతి పబ్లిక్ స్కూల్ సంగడిగుంట, గుంటూరు. 9884101357

■ 10th ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్న వారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీలలో మా సంస్థ ద్వారా ప్లేస్మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్ వర్క్. 9863255441

■ గుంటూరులోని ప్రముఖ నర్సింగ్ కాలేజీ నందు పనిచేయుటకు లేడీ హాస్టల్ వార్డెన్స్ మరియు కారు & ఆటో నడుపుటకు డ్రైవర్స్ కావలెను. సంప్రదించగలరు. పోన్: 7207384535, 8121821623

■ గుంటూరు సిటీ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. డ్యూటీ 8గం॥లు జీతం: 10,000/- 12 గం॥ డ్యూటీ 12,000/- అర్హత 8th to 10th. Ph: 6304407938, 9014799522

■ విజయ్ మార్కెటింగ్ నందు పని చేయుటకు యువతీ/ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఉచిత వసతి+ భోజనం. సంప్ర: 7382712318

■ అరండల్‌పేట+కాకానిరోడ్డులో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్+రిసెప్షనిస్ట్ 70 కావలెను. సోటార్గెట్స్, 9AM-6PM జీ:8000–15000 P/T, F/T 9985478108, 7780169456

■ LTD కంపెనీల్లో డేటాఎంట్రీ, టెలికాలర్స్ రిసెప్షనిస్ట్, సూపర్వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ ఇన్‌ఛార్జ్, మేనేజర్స్, డెలివరీ, ఆఫీస్ క్లర్క్స్, హెల్పర్స్ అ: 10th-PG జీ:10–20 వేలు సంప్ర: 7993976590

■ ప్రముఖ MNC కంపెనీ నందు సత్తెనపల్లి & గుంటూరులలో మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. అ: 7th-డిగ్రీ, జీతం: 12000–25000+ ఇన్సెంటివ్స్ 9959937053

■ ప్రముఖ ప్రైవేట్ సంస్థ నందు చిలకలూరిపేట, గుంటూరులో జాబ్ చేయుటకు స్త్రీ/పు॥ కావలెను. అ:7th-డిగ్రీ, వ:18–30 సం॥, జీ: 12000 – 20000. సంప్ర: 7995685510. 9392256018

■ Ikshana హోమ్ హెల్త్‌కేర్ సర్వీసెస్ శ్రీమంతుల ఇండ్లలో పేషెంట్లను చూసుకొనుటకు ఆడ మగ స్టాఫ్ కావలెను.జీ:15000–25000. ఫ్రీఫుడ్+రూమ్ 7337321873, 7337387879

■ వంటమనిషి కావలెను. గుంటూరు పట్టణములో ఏ.టి. అగ్రహారం నందు గృహములో వెజ్ మరియు నాన్‌వెజ్‌లో అన్ని రకముల వంటలు చేయుటకు అనుభవము కలిగిన (ఆడ)వంట మనిషి కావలెను. సంప్ర: 9398991579, 9381577542

■ గుంటూరు ఇన్నర్ రింగురోడ్డు నందు కార్ వాష్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వసతి కల్పించబడును. సంప్ర: 9966877539, 7780262404

■ Wanted Lady Teachers for 1st to 5th and to teach Telugu upto 6th. Sri Satya Sai Ideal School, Bapuji Road, Sangadigunta, Guntur. Ph: 0863-2222114

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతా రీజెన్సీ నందు పని చేయుటకు రెస్టారెంట్ కెప్టెన్స్, బ్యాంకెట్ వెయిటర్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, క్యాషియర్స్, టబ్బింగ్ మాస్టర్స్, ఆలోరౌండర్ మాస్టర్స్, వాష్ ప్యాంట్రీ వెంటనే కావలెను. సంప్ర: హోటల్ గీతారీజెన్సీ, 4/1, అరండల్‌పేట, గుంటూరు. 98663 19730

■ Wanted Biology Teachers for Reputed School in Guntur. Cont: 7995882317, 7842802317

■ నరసరావుపేటలోని మా ఆఫీస్ నందు కంప్యూటర్ కోర్సులు బోధించుటకు పైథాన్ జావా Tally జావా స్క్రిప్ట్ సబ్జెక్టులు బోధించవలెను మరియు అకౌంటెంట్ (CA) కావలెను. స్పోకెన్ ఇంగ్లీష్ బోధించుటకు టీచర్ కావలెను. మరియు సెల్‌ఫోన్ రిపేర్ నేర్పించుటకు ఫ్యాకల్టీ కావలెను. 8309263914, 9849197563

■ కేర్ టేకర్స్ కావలెను. గుంటూరులో మా ఇంట్లో నే ఉండి పెద్ద వయస్సుగల మగ వారికి ఇంటి వద్ద మరియు ఆఫీసు వద్ద బాగోగులు చూసుకొనుటకు ఏ బాదరబందీ లేని మగవారు మాత్రమే కావలెను. జీతం: 12,000/- మరియు బోనస్: 40,000/- కనీసం 10వ తరగతి చదివి ఉండవలెను. భోజనం వసతి కల్పించబడును. వివరములకు 9010299252. ఫోన్ నెంబరును సంప్రదించగలరు.

■ ప్రముఖ కంపెనీలో సత్తెనపల్లి, నరసరావుపేట, పిడుగురాళ్ళలో పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. వ: 18–30, జీ:12000–30000+ ఇన్సెంటివ్. 9703457456, 9182720873

■ గుంటూరుజిల్లా,నారాకోడూరు,వేజెండ్ల,వడ్లమూడి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ సూపర్‌వైజర్స్(S.O) కావలెను. జీతం:13వేలు. ప్రయాణ+ సర్వీస్‌మెన్స్ కలదు 6302258056, 7286909727

■ మా యొక్క ప్రముఖ సంస్థ మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95738 33520, 90596 33530.

■ నర్సరావుపేట, యలమంద దగ్గర కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్, సె.గార్డులు కావలెను. డ్యూటీ: 8, 12 గం, జీ: 11.000/-,10,500/-, ESI, PF, వసతి సౌకర్యం. ✆ 7386688787

■ Wanted Teachers - 6th to 10th Class, E/M, N.S, Social Subject Teachers M/F Sal: Rs:10K to Hostel Facility ✆ 94903 27336, 94946 81206. Kurichedu- Pkm Dt

■ Paparao High School, K.Uppalapadu, Prakasam Dt. Wanted Experienced Teachers for High school English, Primary School, Data Entry Op., Office Staff & Clerks. Salary negotiable. Free Food & Accommodation. Call: 7019326579/ 8008622210 - Principal

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K ఏజెంట్ జమీషన్ 3K ఫోన్: 9848571888

■ VISA Consultation overseas Blue & White Colour Jobs. All Profiles Lucrative. Salary High Pay. Interview 3rd to 5th July Hyd & 8 to 11 July Vizag. Ph: 9717618737

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే(4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.